సంక్షేమ పాలన సాగాలంటే జగనన్నే రావాలి

- ఎమ్మెల్యేలు తిప్పేస్వామి, శంకర నారాయణ
- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి భారీ స్పందన

హిందూపురం, మడకశిర, పెనుకొండ నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయా మండలాల్లో ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని వారు కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌తోనే సాధ్యమన్నారు. పెనుకొండ మండలం గోనిపేట, సోమందేపల్లి, లేపాక్షి, గుడిబండ, అగళి మండలాల్లో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా నాయకులు ముందుగా జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయా గ్రామాల్లో చేకూరిన లబ్ధిని తెలిపే బోర్డులు ప్రారంభించారు.

– సాక్షి నెట్‌వర్క్


అమరాపురంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి


రొద్దంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

అమరాపురం: రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే జగనన్న మరోసారి ముఖ్యమంత్రిగా రావాలని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు. శుక్రవారం అమరాపురం గ్రామ సచివాలయం 1 పరిధిలోని మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్ అధ్యక్షతన జరిగిన ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే డాక్టర్ వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఎన్నికల హామీలను 99 శాతం అమలు చేశారన్నారు. కరోనా వచ్చిన రాష్ట్రం విడి పోయినా ఎలాంటి ఇబ్బంది లేకుండా అందరికీ అన్ని సంక్షేమ ఫలాలు అందించిన ఘనత జగనన్నదేనన్నారు. రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని, డైరెక్టర్లు గగన, వీరక్యాతరాయప్ప, లక్ష్మీదేవి, జెడ్పీటీసీ స్వారక్క, ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీలు లలితమ్మ, కృష్ణమూర్తి, ఎంపీటీసీ నాగభూషణ, సింగిల్ విండో అధ్యక్షుడు చిక్కన్న, జేసీఎస్ ఇంచార్జ్ శ్రీనివాసరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ, సర్పంచులు తిప్పేస్వామి, గిరిజమ్మ, సచివాలయ కన్వీనర్లు నారాయణ, దేవరాజు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: ప్రజలకు మరింతగా మేలు జరగాలంటే మరోమారు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి అన్నారు. శుక్రవారం ఆమిదాలగొంది గ్రామ సచివాలయంలో వై ఏపీనీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఆమిదాలగొంది -1 సచివాలయం పరిధిలోని ప్రజలకు ప్రత్యక్ష, పరోక్ష పథకాల ద్వారా నాలుగున్నరేళ్లలో రూ.19 కోట్లకుపైగా లబ్ధి చేకూరిందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే సంక్షేమ బోర్డును ప్రదర్శించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ కవిత, సర్పంచ్ గీత, జెడ్పీటీసీ సరోజమ్మ, మండల కన్వీనర్ రామిరెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీరామరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రయాదవ్, ఎంపీటీసీ కామరాజు, తాలుకా బూత్ మేనేజర్ సత్యనారాయణ, మండల ఎస్సీ సెల్ నాయకుడు జమ్మానిపల్లి మూర్తి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మంజునాథ్, మాజీ ఎంపీపీ బజ్జప్ప, ఎంపీడీఓ సోనిబాయి, ఎంఈఓ నరసింహమూర్తి, ఈఓఆర్డీ శైలజ తదితరులు పాల్గొన్నారు.

రొళ్ల: స్థానిక సచివాలయం-1 ఆవరణలో ఎంపీడీఓ ఆజాద్ అధ్యక్షతన ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ఎన్నికల హామీలను 99 శాతం అమలు చేశారన్నారు. జెడ్పీటీసీ అనంతరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్ర, మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీనివాస్, సింగిల్ విండో అధ్యక్షుడు మోతిరాంనాయక్, తహసీల్దార్ హసీనాసుల్తానా, వైస్ ఎంపీపీ రత్నమ్మ, ఈఓఆర్డీ క్రిష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం

రొద్దం: ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే శంకరనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం రొద్దం మండల కేంద్రంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇప్పటికే గడప గడపకూ మన ప్రభుత్వం, మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాలు పూర్తి చేశామన్నారు. గడిచిన నాలుగున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ద్వారా ప్రజలందరికీ వివరించేలా కార్యచరణ రూపొందించామన్నారు. ఊరూరా జెండా ఆవిష్కరించి రాత్రి అక్కడే బస చేస్తామన్నారు. అనంతరం సచివాలయంలో పథకాల బోర్డును ప్రదర్శించారు. చంద్రబాబు, ఎల్లో మీడియా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దన్నారు. చంద్రబాబుకు ఆరోగ్యం సరిగా లేదనే కారణంతో కోర్టు బెయిల్ ఇస్తే టీడీపీ నేతలు రోడ్లపై సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మళ్లీ 2024లో టీడీపీ వచ్చేది లేదు.. చచ్చేది లేదన్నారు. ఇక టీడీపీ పని అయిపోందన్నారు. అనంతరం మండల కేంద్రంలో సచివాలయం-1, 2, 3లను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్, స్థానిక సర్పంచ్ రూప, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు మారుతిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కలిపి శ్రీనివాసులు, స్థానిక ఎంపీటీసీ నాగరత్నమ్మ, రొద్దం, కలిపి సింగిల్ విండో చైర్మన్లు లక్ష్మీనారాయణరెడ్డి, కేపీ శ్రీనివాసులు, సచివాలయాల సమన్వకర్త ఆర్‌పి రవిశేఖర్‌రెడ్డి, ముఖ్య నాయకులు నగరూరు నారాయణరెడ్డి, రాజ్‌గోపాల్‌రెడ్డి, ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్, తహసీల్దార్ అనంతచారి, కాంట్రాక్టర్లు సుబ్రహ్మణ్యం రెడ్డి, హనుమతరెడ్డి, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమ పథకాల కొనసాగింపు


వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త టి.ఎన్. దీపిక

హిందూపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పథకాల కొనసాగింపు సాధ్యమని హిందూపురం వైఎస్సార్‌సీపీ నియోజవకర్గ సమన్వయకర్త టి.ఎన్.దీపిక, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ అన్నారు. 4వ వార్డు ఆర్టీసీకాలనీ, 19వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కమిషనర్ ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తోందన్నారు. ఈసందర్భంగా 4వవార్డులో డాక్టర్లు మంజుశ్రీ ప్రశాంత్, సుబ్బారావు 180 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. 19వ వార్డులో వైద్యులు కిరణ్మయి, రాంమోహన్ 191మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘని, వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సిలర్లు షాజియా, రామచంద్ర, శివ, ఆసీఫ్, రహమత్‌బీ, పరుశురాం, ముస్తక్, రోషన్‌అలీ, జేసీఎస్ కన్వీనర్లు శివశంకర్‌రెడ్డి, ఏ బ్లాక్ కన్వీనర్ సీపీసీ సాదిక్, నాయకులు నక్కలపల్లి శ్రీరామిరెడ్డి, చంద్‌బాషా, ఫరుక్, సుభాష్‌గాంధీ, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం


ఎమ్మెల్యే శంకరనారాయణను సన్మానిస్తున్న జర్నలిస్టులు

పెనుకొండ: జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కేబినెట్‌లో నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని పలువురు జర్నలిస్టులు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణను జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలసి, సన్మానించారు. అలాగే సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు ప్రకాష్, చంద్రమౌళి, ఆదినారాయణ, బుట్టే రామాంజినేయులు, మురళి, సాక్షి మల్లికార్జున, ప్రసాద్, హరి, సురేష్, బాబా, మధు, అరుణ్, లక్ష్మీకాంత్, రవూఫ్, బాషా, మూర్తి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్వరలో అమరాపురం చెరువుకు కృష్ణా జలాలు


ఆలదపల్లి వద్ద కాలువ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

అమరాపురం: శ్రీశైలం జలాశయం నుంచి హంద్రీనీవా కాలువ ద్వారా త్వరలో అమరాపురం చెరువుకు కృష్ణా జలాలను తరలిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు. శుక్రవారం ఆలదపల్లి సమీపంలో జరుగుతున్న హంద్రీనీవా కాలువ పనులను ఆయన పరిశీలించారు. డిసెంబర్ ఆఖరులోపు పనులు పూర్తి చేసి సాగునీటిని అమరాపురం చెరువుకు తరలిస్తామన్నారు. 2019 నుంచి 2022 వరకూ మడకశిర మండలంలోని అన్ని చెరువులను కృష్ణా జలాలను నింపామని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి 214.6 కోట్ల నిధులను మడకశిర బ్రాంచ్ కెనాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామన్నారు. త్వరలోనే సీఎం.చేతుల మీదుగా భూమి పూజ చేసి పనులు ప్రారంభిస్తామన్నారు.

జాతీయ స్థాయి పుట్‌బాల్ పోటీలకు ఎంపిక


పావని

లేపాక్షి: స్థానిక పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని వి.పావని జాతీయ స్థాయి పుట్‌బాల్ పోటీలకు ఎంపికైందని ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు, పిజికల్ డైరెక్టర్ రామాంజినేయులు శుక్రవారం తెలిపారు. బీహార్ రాష్ట్రం పాట్నాలో డిసెంబరులో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటుందన్నారు. విదార్థినిని సర్పంచ్ అశ్వత్తనారాయణ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ మంజునాథ్ తదితరులు అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక


పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రధానోపాధ్యాయురాలు, పీడీలు

హిందూపురం టౌన్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ పోటీలకు స్థానిక కొట్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు శోభ, పీడీ రామకృష్ణ శుక్రవారం తెలిపారు. సాఫ్ట్‌బాల్ పోటీల్లో 8వ తరగతి విద్యార్థి సి.నిశాంత్, బేస్‌బాల్‌లో 8వ తరగతి విద్యార్థిని ఎస్.సాహితి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. వీరు ఈ నెల 18న గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు అభినందించారు.

వరి రైతులను ఆదుకుంటాం


వర్షానికి దెబ్బతిన్న వరి పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

రొద్దం: కలిపి పంచాయతీ పరిధిలోని కె.మరువపల్లి, బూదిపల్లి, శేషాపురం, కలిపి గ్రామాల్లో వర్షానికి దెబ్బతిన్న వరి పంటను శుక్రవారం ఎమ్మెల్యే శంకరనారాయణ అధికారులతో కలిసి పరిశీలించారు. కలిపి చెరువు కింద ఆయికట్టులో 350 ఎకరాల్లో సాగు చేసిన వరి దెబ్బతిన్నట్లు ఏడీఏ స్వయంప్రభ ఎమ్మెల్యేకు వివరించారు. పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఎమ్మెల్యే అధికారును ఆదేశించారు. పంట నష్టపోయిన ఏ రైతూ నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కార్యక్రమంలో ఏఓ నివేదిత, ఏఈఓ అంజాద్, ఎంపీపీ చంద్రశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసులు, స్థానిక నాయకులు శివరాజ్, నరేంద్ర, సుధకార్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు 'డయల్ యువర్ డీఎం'

మడకశిర: ప్రయాణికుల సమస్యలను తెలుసుకోవడానికి శనివారం సాయంకాలం 4 గంటల నుంచి 5 వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ డీఎం రామసుబ్బయ్య తెలిపారు. ప్రయాణికులు తమ సమస్యలను 9959229965 నంబరులో తెలియజేయాలని సూచించారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్

మడకశిర: మడకశిర, అగళి, రొళ్ళ మండలాల్లోని 24 ఉన్నత పాఠశాలల్లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల స్థాయిలో చెకుముకి ట్యాలెంట్ టెస్ట్ నిర్వహించారు. జేవీవీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రమేష్, మారుతిప్రసాద్, సభ్యులు నరసింహమూర్తి, దత్తాత్రేయ పరీక్షను పర్యవేక్షించారు.

హిందూపురం టౌన్: విద్యార్థుల్లో సైన్సు పట్ల అభిరుచిని పెంచడానికి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టులను నిర్వహిస్తున్నట్లు హిందూపురం జోన్ జేవీవీ అధ్యక్షుడు రామకృష్ణయ్య అన్నారు. శుక్రవారం హిందూపురం జోన్ పరిధిలోని హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు, పరిగి మండలాల్లోని 37 ప్రభుత్వ, 7 ప్రైవేటు పాఠశాలల్లో మండల స్థాయిలో చెకుముకి టెస్టులను నిర్వహించారు. ఈ సందర్భంగా 3888 మంది విద్యార్థులు పరీక్షలు రాశారన్నారు.

నీటి ఎద్దడిపై దృష్టి సారించండి


మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటరత్నమ్మ

లేపాక్షి: వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా అధికారులు, సర్పంచ్‌లు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీపీ వెంకటరత్నమ్మ సూచించారు. శుక్రవారం ఉదయం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వేసవిలో నీటి సమస్య తలెత్తే గ్రామాలను గుర్తించి, అందుకు సంబంధించిన కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం డీఈ సురేష్ మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు ఈనెల 15 లోపు అర్హులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు అంజినరెడ్డి, నీలావతి, ఎంపీడీఓ నరసింహనాయుడు, తహసీల్దార్ బాబు, వ్యవసాయాధికారి శ్రీలత, పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి డాక్టర్ కిషోర్, పీహెచ్‌సీ వైద్యుడు వెంకటచిరంజీవి, ఎంఈఓ నాగరాజు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణానికి భూమిపూజ

చిలమత్తూరు: మండలంలోని 44వ నంబరు జాతీయ రహదారి నుంచి లాలేపల్లికి వెళ్లే రహదారికి ఇటీవల ఎంపీ నిధుల కింద సీసీ రోడ్డు వేయించారు. అయితే కుషావతి నది ఉండటంతో ఎంపీ బ్రిడ్జి నిర్మాణం కోసం 1.18 కోట్లు నిధులు కేటాయించారు. ఇందుకు వైఎస్సార్‌సీపీ నాయకుడు నాగరాజు యాదవ్, లాలేపల్లి గ్రామస్తులు శుక్రవారం భూమిపూజ చేశారు.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ గోరంట్ల మాధవ్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు..

సంక్షిప్తం

డాట్స్ కోర్సుతో టీబీ నియంత్రణ

హిందూపురం: డాట్స్ కోర్సుతో టీబీ వ్యాధిని నియంత్రించవచ్చని వాసవ్య మహిళామండలి కుశాల్ హెల్త్ కేర్ సిబ్బంది సూచించారు. తూమకుంట చెక్‌పోస్టు ద్వారా సంఘాల మహిళ సభ్యుల సమావేశంలో ఆరోగ్య సిబ్బంది ఆరోగ్య అవగాహన కల్పించారు. కుశల్ ఆరోగ్య కేంద్రంలో ఓపీడీ సేవలు కూడా ఉచితంగా అందుతాయన్నారు. అనంతరం బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. కుశాల్ హెల్త్‌కేర్ సిబ్బంది, మహిళ మండలి సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

మడకశిర: విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్‌వైటీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బయ్య కోరారు. శుక్రవారం కళాశాలలో ఫ్రెషర్స్ డే నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు, అధ్యాపకులు హేమలత, అనిల్‌కుమార్, నాగమణి, సులోచన, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కరువు సహాయక చర్యలు చేపట్టాలి

పావగడ: కరవు సహాయక చర్యలు చేపట్టాలని స్థానిక జేడీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక తాలూకా కార్యాలయం వద్ద జిల్లా జేడీఎస్ అధ్యక్షుడు ఆర్సీ అంజినప్ప అధ్యక్షతన పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర వర్షాభావం నెలకొనడంతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వరదరాజు కు వినతి పత్రం అందించారు. ఎమ్మెల్సీ కేఏ తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప, తాలూకా జేడీఎస్ అధ్యక్షుడు ఎన్ఏ ఈరణ్ణ, జేడీఎస్ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

రొద్దం: స్థానిక కేజీబీవీ విద్యార్థినులు పల్లవి, అనూష, అనిత అండర్-14 విభాగంలో రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ నాగరత్నమ్మ శుక్రవారం తెలిపారు.

ముగిసిన ఇతిహాస సమ్మేళనం

పావగడ: స్థానిక ఎస్ఎస్‌కే సముదాయ భవనంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న 37 వ కర్ణాటక ఇతిహాస అకాడమి సమ్మేళనం శుక్రవారం ముగిసింది. నిర్లక్ష్య ధోరణి కారణంగా జిల్లాలోని కోటలు నాశన మవుతున్నాయని తుమకూరు ఇతిహాస నిపుణులు డా డీఎన్ యోగీశ్వరప్ప ఆందోళన వ్యక్తం చేశారు. సమ్మేళన వేదిక అధ్యక్షురాలు హనుమక్షి గోగి మాట్లాడుతూ సమ్మేళనంలో 130 కి పైగా పరిశోధన ప్రబంధాలు నిరూపించడం అభినందనీయమన్నారు. అకాడమీ అధ్యక్షుడు దేవరకొండారెడ్డి, కార్యదర్శి రాజశేఖర్, ఎస్ఎస్‌కే సంఘం అధ్యక్షుడు ఆనందరావు, కార్యదర్శి సుబ్బనరసింహ, చరిత్ర పరిశోధకులు చెలువరాజన్, హోమా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మల్లేశ్వర స్వామి జాతర

పావగడ: తాలూకాలోని ఎర్రమ్మనహళ్లిలో ఆవిన గూడు పండుగ సందర్భంగా మల్లేశ్వరస్వామి, ఈరణ్ణ, మద్దేరు ముద్దమ్మ తల్లి జాతర శుక్రవారం వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకుడు మల్లేశ్ దేవతలకు భక్తిశ్రద్ధలతో పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా దేవతలను గ్రామంలో పెద్ద ఎత్తున ఊరేగించారు.. ఆలయధర్మ కర్త అమరాపురం మండలం కరిదాసనహట్టి కాంతరాజు నేతృత్వంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయ గుడి కట్టు యజమాన మల్లప్ప, గౌడ ఈరనాగప్ప, బుద్దారెడ్డి హళ్ళి నాగేంద్రప్ప, మేఘల పాళ్య సన్నప్ప పాల్గొన్నారు.

రజకులంతా ఐక్యంగా ఉండాలి

హిందూపురం అర్బన్: విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రజకులంతా ఐక్యంగా ఉంటూ ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివప్ప సూచించారు. శనివారం మండలంలోని పూలకుంటలో రజకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పూలకుంటలో రాజశేఖర్ కుటుంబంపై జరిగిన దాడి విషయంలో ఎస్పీ, అప్‌గ్రేడ్ సీఐలతో మాట్లాడి మరో సారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరామన్నారు. అనంతరం మండల రజక సంఘం కన్వీనర్‌గా రాజశేఖర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు రామాంజనేయులు, సువర్ణమ్మ, శ్రీనివాసులు, నారాయణ, శ్రీరాములు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఏఈగా చాంద్‌బాషా

రొళ్ల: స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఏఈగా శుక్రవారం చాంద్‌బాషా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఉన్న జబీవుల్లా హిందూపురం బదిలీ అయ్యారు. చాంద్‌బాషా అమరాపురం నుంచి ఇక్కడికొచ్చారు.

వ్యవసాయ సలహా మండలి సమావేశం

లేపాక్షి: స్థానిక వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు ప్రభాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. వ్యవసాయం, పండ్లతోటల పెంపకం, సిరికల్చర్, ఇరిగేషన్, ట్రాన్స్‌కో, పశుసంర్ధక శాఖ అధికారులు పాల్గొని ఆయా శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహనాయుడు, తహసీల్దార్ బాబు, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు అంజినరెడ్డి, నీలావతి, మండల కన్వీనర్ నారాయణస్వామి, సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

హిందూపురం అర్బన్: మండలంలోని కిరికెర, బేవనహళ్లి పంచాయతీల్లో శనివారం కరెంట్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఏడీ నాగన్న తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ నిలిపి వేస్తున్నామన్నారు. వినియోగదారులు సహకరించాలన్నారు.